ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలి



2

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 06 ఫిబ్రవరి 2024 తెలంగాణ ప్రాంతీయం పేజీలు : 08

## సమస్యల పరిష్కారానికి..

# నిధులు కేటాయించండి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి అధికారులను కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి, బిఆర్ఎస్ నాయకులు



**మల్కాజిగిరి, పిబ్రవరి 5(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గానికి అవసరమైన తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని సోమవారం ఖైరతాబాద్ లోని జలమండలి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ బి ఎండి సుదర్శన్ రెడ్డిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. మల్కాజిగిరి నియోజకవర్గం లోని వివిధ కాలనీలలో పర్యటించిన సందర్భంలో తన దృష్టికి పలు సమస్యలను ఎండి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి డివిజన్ లోని శ్రీ సాయినాద్ రెసిడెన్సి మీర్జాలగూడ, కృపానంద అపార్ట్మెంట్స్, ఆనంద్ బాగ్ మంజు శంకర అపార్ట్మెంట్, పురాతన అపార్ట్మెంట్ వాసులకు తాగునీరు కనెక్షన్ ఇవ్వాలని, మౌలాలి డివిజన్ లోని హనుమాన్ నగర్, జెటిఎస్ ప్లే గ్రౌండ్ సమీపంలో సేవరేజ్ పైప్ లైన్ వేయాలని, అక్కడ పైప్ లైన్ కొరకు రైల్వే స్థలానికి సంబంధించిన స్థల సేకరణ, రైల్వే స్థలమునకు నిధులు కేటాయించాలని, మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్ కి సేవరేజ్ పైప్ లైన్

మిగతా2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- డిసి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం అని డిసి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, ప్రతి సోమవారం జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్లో ప్రజావాణిలో పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి .ప్రతి సోమవారం ప్రజావాణి ఉంటుందని వివిధ శాఖలకు చెందిన అధికారులు అందుబాటులో ఉంటారని , సర్కిల్ ప్రజలుతన సమస్యలను నిర్భయంగా వినిపించుకోవచ్చని డిప్యూటీ కమిషనర్ ప్రజలను కోరారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు జలమండలికి సంబంధించిన సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేస్తున్నారు. అధికారులతో చర్చించి సమస్యలపై కృషి చేస్తానన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డ్రైనేజీ జలమండలి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేస్తున్న జేఏసీ సురేందర్ రెడ్డి, సతీష్, పాల్గొన్నారు.




## రూ.15వేలు ఇస్తేనే..

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**మహబూబ్‌నగర్, ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** డీడీలు చెల్లించిన రైతులకు ఉచితంగా అందించాల్సిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ 15 వేల రూపాయలు ఇస్తేనే ఇస్తామని ఆ శాఖ అధికారులు పట్టుబట్టారు. దీంతో గత ఆరు నెలలుగా విద్యుత్ స్తంభాలు పొలంలో పాతినా నేటికీ ట్రాన్స్ఫార్మర్ పనులు పూర్తికాక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకెళ్తే మహబూబ్ నగర్ జిల్లా చిన్న చిన్న కుంట మండలం బండార్ పల్లి గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కన భూములు ఉన్న రైతులు కోట్ల సూరి, కోట్ల రవి, కోట్ల వెంకటన్న లు గత 6 నెలల క్రింద డీడీలు చెల్లించి విద్యుత్ శాఖ అధికారులకు అందించారు. పనులూ పూర్తి కావాలంటే రూ .40వేలు ఇవ్వా లని రైతుల దగ్గర అధికారులూ హుకుం జారీ చేశారు. దీంతో చేసేదిలేక రైతులు రూ.40వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. కాగా ఇప్పటికే మొదటి విడుతగా రూ. 25వేలు చెల్లించడం తో కొన్ని పనులు చేసి మిగితా పనులు వదిలి వేశారు. కాగా ట్రాన్స్ ఫార్మర్ కావాలంటే మిగతా రూ.15వేలు చెల్లించాలని సిబ్బంది పట్టుబట్టడం తో వడ్డేమన్ సబ్ స్టేషన్ లోనే రైతులకు ఇవ్వాల్సిన ట్రాన్స్ఫార్మర్ మూలుగుతోంది. ఈ విషయంపై చర్యలు తీసుకుని తమకు ట్రాన్స్ ట్రాన్స్ ఫార్మర్ ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.



## ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలి

**మహేశ్వరం, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** సేవాలాల్ మహారాజ్ జయంతి ని ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్ పేర్కొన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం ఆవరణలో సమావేశం పాల్గొన్న గిరిజన నాయకులు బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ హము నాయక్, గిరిజన నాయకుడు హాథిరాం నాయక్, మాజీ ఎంపిటిసి కోట్యనాయక్ అన్ని వర్గాల అందరి సహకారంతో ప్రముఖ బంజారా నాయకులను పిలిపించి భారీ ఎత్తున సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశం వ్యాప్తంగా బంజారాల ఆరాధ్య దైవం బంజారాల ఆత్మగౌరవానికి ప్రతీకగా విశ్వ బంజారాల ఆరాధ్యదైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవమైన గొప్ప సంఘసంస్కర్త మహనీయులు జాతులను జాగృతం చేసిన సద్గురు సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. బంజారా పూజారులకు దూప దీప నైవేద్యం పథకాన్ని వర్తింపజేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహారాజ్ వేడుకలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## జోగులాంబ సన్నిధిలో కార్పొరేటర్



**అల్వాల్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** సమాజ శ్రేయస్సు కొరకు జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపినట్లు ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని సందర్శించారు. సమాజ శ్రేయస్సు కోసం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసామని పేర్కొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**మహేశ్వరం, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. ఆమనగల్ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలపై వాహన దారులకు అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద సిబ్బందితో కలిసి ఆయన వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 25 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా అజాగ్రత డ్రైవింగ్ కేసులు 10, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ కేసులు 81, లైసెన్స్ లు లేని కేసులు 21, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసులు 5, మైనర్ డ్రైవింగ్ కేసులు 3, మొత్తం 145 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్, సిబ్బంది పులేందర్, రామస్వామి, సంతోష్, రవికాంత్, రవీందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, శ్రీరామ్, నరేందర్, వెంకటేష్, లా అండ్ ఆర్డర్ స్టాప్ ఎస్ఐ వరప్రసాద్, ఏఎస్ఐ ప్రసాద్ జీ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించండి

**(మొదటిపేజీ తరువాయి..)**
లేనప్పుడు ఎన్ఓసి ఇవ్వకూడదని, బండ చెరువు ఎస్టిపి కి సంబంధించిన డిపిఆర్ ను ఇవ్వాలని, అక్కడ ఎస్టిపి ప్లాంట్ పరిసరాల్లో డిసిల్టింగ్ చేయించాలని, జే ఎల్ ఎన్ ఎస్ నగర్ రిజర్వాయర్ కు నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని తెలిపారు. డ్రైనేజీ, త్రాగునీరు కు అందజేశారు. ఈ జలమండలి అధికారులు ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, అనిల్ కిషోర్, జీకే హనుమంత్ రావు, ఢిల్లీ పరమేష్, చిన్నా యాదవ్,ఇబ్రహీం, పలు కాలనీల స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 75 ఫిర్యాదులు

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన 75 ఫిర్యాదులలో 25 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 50 ఇతర శాఖలకు సంబంధించినవని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. జాప్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నగేష్, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్, ఎమ్మెల్యేలను గైరావ్ చేసిన జర్నలిస్టులు

- అర్ధరాత్రి జర్నలిస్టు కాలనీ ప్లాట్‌ల హద్దు రాళ్లు తొలగించి, తరలించిన దుండగులు
- ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్టు ప్లాట్ పట్టాలు చెల్లవన్న కలెక్టర్
- విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని హామీ
- ప్రభుత్వం మారితే అధికారుల తీరు మారుతుందా?

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05(నినాదం న్యూస్):** జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్ స్థలాలలో ఆదివారం కొందరు దుండగులు అర్ధరాత్రి హద్దురాళ్ళను తొలగించి తరలిస్తున్న విషయం తెలుకున్న జర్నలిస్టు పోలీసులకు సమాచారం ఇచ్చి ఘటన స్థలం చేరుకొని,హద్దురాళ్ళను తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకొని పారిపోయారు.అక్కడే ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాల్లో రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు.సోమవారం జర్నలిస్టు సంఘాల నాయకులు,జర్నలిస్టులు కలెక్టర్ కు,రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. అనంతరం జర్నలిస్టులు కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ప్లాట్ లో తొలగింపు పై విన్నతి పత్రాన్ని ఇచ్చేందుకు వెళితే ప్లాట్లు మీకెవరు ఇచ్చారని ఏమీ తెలియనట్లు ప్లాట్ లను నిబంధనలు పాటించకుండా ఇచ్చారాని కలెక్టర్ సమాధానం ఇవ్వడం తో జర్నలిస్టులు కలెక్టర్ ఛాంబర్ ఎదుట కలెక్టర్,ఎమ్మెల్యే లను గైరవ్ చేసి,బైటాయించి నిరసన వ్యక్తం చేసారు న్యూ.జర్నలిస్టు కాలనీ ప్లాట్ లలో హద్దురాళ్లను తొలగించిన వారి పై చట్టపరంగా కేసులు నమోదు చేసి,చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు.వనపర్తి సీఐ పూరషోత్తం రావు,ఎస్సై జలంధర్ రెడ్డి ఘటన స్థలం ను పరిశీలించారు.న్యూ జర్నలిస్టు కాలనీలో పెరికేసిన రాళ్ల ను మళ్ళీ యధావిధిగా పాతించి ఇవ్వాలని జర్నలిస్టులు డిమాండ్ చేసారు. హద్దు రాళ్లు తీసిన వారిపై చట్ట పరమైన చర్యలను తీసుకుంటామని ఎమ్మెల్యే మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.

**పభుత్వం మారితే అధికారుల తీరు మారుతుందా? ......**

ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి 8,9 వార్డులలో పర్యటన చేసి,ప్రజలకు మౌళిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చిన మాట విధితమే.మంత్రి హెూదాలో, జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్ పట్టా స్థలం లో ఎమ్మెల్యే పర్యటించిన రాత్రే న్యూ జర్నలిస్ట్ కాలనీలోనీ హద్దురాళ్లను దుండగులు తొలగించడం పై పలు అనుమానాలకు తావిస్తుంది. సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేరవేసే జర్నలిస్టులకు సైతం మాఫియా, రాజకీయం రియల్టర్ ల దౌర్జన్యం తప్పడం లేదు. సాక్షాలు, ఆధారాలు ఉన్న విచారణ చేసి చర్యలు తీకుంటామని పోలీసులు చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటో? ప్రభుత్వాలు మారితే అధికారుల తీరు మారుతుందా?రాజకీయ శక్తులకు,రియల్టర్ లకు అధికారులు దాసోహమా? అన్నా ప్రశ్నలకు సమాధానం ఎవరు ఇవ్వాలి! నిరసన కార్యక్రమం లో జర్నలిస్టులు పాల్గొన్నారు...



# కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల వరుస స్పెషల్ డ్రైవ్ తనిఖీలు



**కరీంనగర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్ )** కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్ లు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ మాట్లాడుతూ, సోమవారం నాడు కరీంనగర్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించమన్నారు. ఈ డ్రైవ్ లో కిటికీ అద్దాలపై బ్లాక్ ఫిల్మ్ కవర్ వాడుతున్న కార్లు, వాహనాలపై దృష్టి పెట్టామన్నారు. అవి వాడే కార్లను గుర్తించి పట్టుకున్నామన్నారు. అప్పటికప్పుడు వాటిని తొలగించామన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా వాహన యజమానులు కార్ల కిటికీ అద్దాలకు ఎటువంటి బ్లాక్ ఫిల్మ్ లు ఉంచరాదని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు దాదాపు 50 వాహనాలను ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో గుర్తించామన్నారు. పట్టుబడిన కార్లకు ఈ చలాన్ ద్వారా జరిమానాలు విధించామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదారులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన కూడా విధిస్తామన్నారు. కరీంనగర్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం కొనసాగు తాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రమేష్, ఖరీముల్లాఖాన్ తో పాటుగా సబ్ ఇన్స్పెక్టర్ ఇషాక్, శనిగల శ్రీకాంత్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 4రోజుకు చేరిన వర్కింగ్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష



**చౌటుప్పల్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్ )** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని 113,114 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడటంతో పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక మండల వర్కింగ్ జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి నాలుగవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మండల పాత్రికేయులు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మండల జర్నలిస్టులు ఫిబ్రవరి 1 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టామని అన్నారు. చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాలు కేటాయించి నిరుపేదలైన జర్నలిస్టులను ఆదుకోవాలని అధికారులను కోరారు. జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రతి జర్నలిస్టుకి 10 లక్షల ఆరోగ్య భద్రత వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

- **AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**
- **16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**ఆసిఫాబాద్ జిల్లా, ,ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్ )** సివిల్ సప్లై కార్పొరేషన్ లో పని చేస్తున్న హమాలి కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగుల గుర్తించాలి AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. బుధవారం రోజున లిసివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ (AITUC) ధ్వర్యంలో సివిల్ సప్లై DM నరసింహ స్వామి కి సమ్మె నోటీసీ ఇవ్వడం జరిగింది,లి ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు,ఫిబ్రవరి16న జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని,కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను విడదీసి కార్పొరేట్లకు అనుకూలంగా 4కోడ్ తయారు చేశారని కార్మికులాన్ని కట్టు బానిసలుగా చేసారని అన్నారు, కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వ యజమాన్య సంస్థ సివిల్ సప్లై కార్పొరేషన్ లో హమాలీలు,స్వీపర్లు ,దినసరి కూలీల కంటే ధారణమైన పరిస్థితిలో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా వ్యాపారులకు వందల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చే ప్రభుత్వం పేద ప్రజలకు అన్నం పెట్టి సివిల్ సప్లై కార్పొరేషన్ను సేవా దృక్పథంతో కాకుండా వ్యాపార కోణంలో చూడటం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై కార్పొరేషన్ గత ప్రభుత్వ బకాయిలను బహిర్గతం చేయాలని. మిల్లర్ల నుండి రావలసిన 11వేల కోట్లు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీలు స్వీపర్లకు పెరిగిన ధరలకు అనుకూలంగా బస్తా రేట్ ను క్వింటాల్కు రూ. 35 పెంచాలని FCI మాదిరిగా హమాలీలకు నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. 350 కిలోల బెల్సుకు ఒక్కటికి ఎగుమతి దిగుమతికి రూ. 200 పెంచాలని దసరా పండుగ సందర్భంగా ఇచ్చి స్వీట్ కు 1200 కు పెంచాలని కోరారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని బోనస్ను 10వేలుకు  పెంచాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని. యూనిఫామ్ కుట్టుకూలి రూ. 2000కు పెంచాలని,గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులు తీసుకుని అధికారం కల్పించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులు తమ సమస్యలను పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు,ఈ సమావేశంలో AITUC జిల్లా అధ్యక్షులు టి. దివాకర్,సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ (AITUC)జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్టుపల్లి సుధాకర్, నాయకులు మేకల శ్రీనివాస్,నారాయణ, N.పోల్ రాజు, రాజన్న,దత్తు, జుగదిరావులి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు విజయవంతంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**కరీంనగర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్ ):** కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్సిట్యూట్, చల్మేడ క్యాన్సర్ ఇన్సిట్యూట్ వారి సహకారంతో , కరీంనగర్ టీటీడీ కళ్యాణ మండపంలో మహిళలకు క్యాన్సపై అవగాహన, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం రెండవ రోజు కూడా విజయవంతం అయింది. కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి పర్యవేక్షణలో రెండవ రోజు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈనెల 7 వరకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్ బోయినపల్లి మాధవి తెలిపారు.



### అక్రమ ఇసుక రవాణా చేస్తే

# కఠిన చర్యలు తప్పవు

### వీణవంక ఎస్సై వంశీకృష్ణ



**జమ్మికుంట, ఫిబ్రవరి05( నినాదం న్యూస్ ):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని వీణవంక ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.. వీణవంక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ఉదయం వీణవంక మండల ఫరిది లోని గ్రామాలలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న క్రమంలో కోర్కల్ గ్రామంలోని జెండా గద్దె సమీపములో ఎదురుగా ట్రాక్టర్ ఇసుక లోడ్ తో రాగా అట్టి ట్రాక్టర్ డ్రైవరును ఇసుక రవాణా చేయుటకు అవసరం అయిన పత్రాలు పరిశీలించగా సదరు వ్యక్తి వద్ద ఏమి లేకపోడం తో అట్టి ట్రాక్టర్ను డ్రైవర్ను పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి డ్రైవర్ యజమాని అయిన సంగ అశోక్ తండ్రి రాజయ్య, 25సం.రాలు గ్రామం కోర్కల్ పైన కేసు నమోదు చేశామని తెలిపారు. ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ వీణవంక మండల ఫరిధిలో గల గ్రామాల కు చెందిన ట్రాక్టర్ యజమానులు అక్రమ ఇసుక రవాణా చేసిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

### పేద విద్యార్థుల అల్పాహారం కోసం

# ఎమ్మెల్యే విరాళం

### మొదటి నెల జీతం నుండి లక్షా 50 వేలు అందించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అల్పాహారం కోసం లక్ష యాభై రూపాయల చెక్కును చొప్పదండి శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి అందజేశారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ ను కలసి రూ 1,50,000 రూపాయలను చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల అల్పాహారం కోసం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తాను నిరుపేద కుటుంబంలో పుట్టి గవర్నమెంట్ హాస్టల్లో చదువుకొని పీహెచ్డీ చేశానని, తాను ఎమ్మెల్యేగా తీసుకున్న మొదటి నెల జీతం నుండి 1,50,000 రూపాయలను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల అల్పాహారం కోసం విరాళంగా అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల గంగాధర గవర్నమెంట్ కళాశాల విద్యార్థులకు అల్పాహారం కోసం రూ 30,000 అందించడం జరిగింది. నిరుపేద విద్యార్థుల చదువు కోసం అండగా నిలబడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05, ( నినాదం న్యూస్ ):** నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ను కేంద్రానికి అప్పగించి తెలంగాణకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని నందిపహాడ్ జంక్షన్లో మాజీ శాసన సభ్యుడు నల్లమోతు భాస్కర్ రావు ఆద్వర్యంలో సి.ఏం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.వారు మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టులో సాగు, తాగు నీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారనిఅన్నారు. నాగార్జునసాగర్ డ్యాం కాలు మోపటానికి వీలు లేకుండా కేంద్ర బలగాలతో పహారా కాస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అద్యక్షులు చింతరెడ్డి



శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, నల్లమోతు సిద్దార్ధ, బిఆర్ఎస్ నాయకులు కుందూరు వీరకోటి రెడ్డి, అంగోతు హాతీరాం నాయక్, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఏం.డి షోయబ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 15 న బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం..

**నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా : మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**



**మిర్యాలగూడ ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఈనెల 15న మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ప్రారంభించను న్నట్లు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ కార్యాలయం ప్రారంభించిన అనంతరం నిరంతరం కార్యకర్త లకు అందుబాటులో ఉంటానని, ఏకార్యకర్తకు ఏ సమయంలో.. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి సమిష్టి కృషి చేయాలని ఆయన కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు



**నల్గొండ బ్యూరో , ఫిబ్రవరి 5( నినాదం న్యూస్ )** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ వద్ద ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఇవిఎంల సిద్ధం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాకు వచ్చిన 4222 బ్యాలెట్ యూనిట్లు, 2296 కంట్రోల యూనిట్లు, 2784 వి.వి. ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని అన్నారు.. సోమవారం నుండి ఈ నెల 14 వరకు పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపట్టబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఎన్నికల డి.టి.విజయ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడిగా నరిగే రాజేందర్...



**జమ్మికుంట,ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడిగా నరిగే రాజేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. జిగేపల్లి గ్రామ గొర్రెల కాపరుల సహకార సంఘం ఎన్నికలు సోమ వారం నిర్వహించగా ఎన్నికల అధికారిగా మంజుల పర్యవేక్షణలో (అసిస్టెంట్ రిజిస్టర్ కరీంనగర్) ఎన్నికలు జరిగాయి.అధ్యక్షుడు గా నరిగే రాజేందర్, ఉపాధ్యక్షుడు గా జింకిరి రమేష్, కార్యదర్శిగా కంచ అరుణ్ కుమార్, డైరెక్టర్లుగా గోవిందా శ్రీను, జిట్టా మహేందర్ , కంకట కోమల, నీల లస్మమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరిగే రాజేందర్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కురుమ సంఘం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కురుమ సంఘం నాయకులకు సబ్సిడీలు కల్పించి గొర్ల పెంపకం దారులకు రుణాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులదే

- మండల సభకు గైర్హాజరైన 10 శాఖల అధికారులు.
- ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్...




**జమ్మికుంట, ఫిబ్రవరి 05 ( నినాదం న్యూస్ ):** సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో ప్రతి గ్రామంలో అభివృద్ధి కుంటుపడకుండా చూడవలసిన బాధ్యత ప్రత్యేక అధికారులదేనని ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని - వెంకటేష్ అన్నారు.. ఇల్లందకుంట మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం ఎంపీపీ పావని-వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. కాగా మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు 10 శాఖల అధికారులు రాకపోవడం గమనార్హం... హాజరైన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రగతి నివేదికపై సమావేశంలో చర్చించి గత మూడు నెలల్లో సాధించిన అభివృద్ధిని సాధించవలసిన ప్రగతిని వివరించారు... అనంతరం ఎంపీపీ సరిగొమ్ముల పావని - వెంకటేష్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 1తో గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో సర్పంచులు లేని సర్వ సభ్య సమావేశం నిర్వహించుకోవడం ఈ 5 ఏళ్లలో మొదటి సారి అని, మండల స్థాయి లోని గెజిటెడ్ అధికారులనే గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వ నియమించిందని మళ్లీ సర్పంచుల ఎన్నికలు వచ్చే వరకు అన్ని గ్రామా లలో పనిచేసే ప్రత్యేక అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందిని వాటిల్లకుండా అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లాలని సూచించారు... వచ్చే మార్చి నుండి పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు జరగనుండగా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందే విధంగా మంచి జిపిఎ సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారికి సూచించారు..అలాగే గ్రామాల్లో ప్రత్యేక అధికారులు కార్యదర్శి లు ఏకాభిప్రాయం తో పేరుకుపోయిన పారిశుద్ధ్య చెత్తని, హరిత హారం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై తగు దృష్టి సారించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారుల పైనే ఉందన్నారు.త్వరలో వేసవికాలం రాబోతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని అంచాలని అన్నారు.. మండల విద్యాధికారి ఏడుపు శ్రీనివాస్ మాట్లా డుతూ మండలంలో ఉన్న 16 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొదటి విడతలో సీఎం బ్రేక్ ఫాస్ట్ అల్పాహారం అందిస్తున్నామని, పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఉదయం, సాయంత్రము ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించేం దుకు దృష్టి కేంద్రీకరిస్తామని తెలి పారు. వైద్య అధికారి తులసి దస్ మాట్లాడుతూ గ్రామాలలో ఒకరోజు డ్రై డేగ ప్రజలం దరు పాటించాలని తద్వారా నీటి నిల్వలు లేకుండా చేయడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు ఇల్లంతకుంట మండలంలో ఫిబ్రవరి 12,19వ తేదీలలో 1 -19 సంవత్సరాల పిల్లలకు పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు.. మండల వ్యవసాయ అధికారి రజిత మాట్లాడుతూ రైతులకు రైతుబంధు, రైతు బీమా,పిఎం కిసాన్ వంటి పథకాల అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు వారికి ఈ కేవైసీ పూర్తి చేస్తూ రైతులకు పెట్టుబడి సహాయం అందే విధంగా చూస్తున్నామని తెలిపారు.. ఆయిల్ ఫామ్ సాగులో ఇప్పటివరకు 101 ఎకరాలలో మొక్కలు నాటినట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, తహసిల్దార్ రాణి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోటపోతుల అయిలయ్య, ఎంపీటీసీలు తెడ్ల ఓదేలు, ఎక్కేటి సంజీవరెడ్డి, దాంసాని విజయకుమార్, దరుగుల రమ, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారిని గుర్రం రజిత, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, వైద్యాధికారి తులసీదాస్, ఏపీఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి మున్సిపల్ ఎక్స్ - అఫిషియో మెంబర్‌గా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** భూపాలపల్లి మున్సిపల్ ఎక్స్ - అఫిషియో మెంబర్‌గా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం మున్సిపల్ కమిషనర్, పలువురు కౌన్సిలర్ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ యాక్ట్ - 2019 ప్రకారం కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు మున్సిపల్ ఎక్స్ - అఫిషియో మెంబర్ గా కొనసాగుతారు. కాగా, భూపాలపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అనిల్, అధికారులు, పలువురు కౌన్సిలర్ల సమక్షంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పలువురు ఎమ్మెల్యే కి పూలబొకే ఇచ్చి, శాలువాలు కప్పి ఘన సన్మానం చేసి, అభినందనలు తెలిపారు.



# రోడ్డు భద్రత అందరి బాధ్యత -ఎస్పీ రాహుల్ హెగ్డే



**మునగాల,జనవరి 5 (నినాదం న్యూస్):** రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని సోమవారం జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే జాతీయ రహదారి 65 పై మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో లో గల బ్లాక్ స్పాట్స్ ను పరిశీలించారు. జాతీయ రహదారిపై మునగాల మండల కేంద్రం, మాధవరం స్టేజి, మొద్దులచెర్వు స్టేజి, కలకోవ స్టేజి, ముకుందాపురం స్టేజి, ఆకుపాముల స్టేజి ల వద్ద రోడ్డు యొక్క స్థితిగతులు పరిశీలించారు. తరచుగా జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలపై చర్చించి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రమాదాలని నిరోధించాలని రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు పోకుండా చూడాలని స్థాయిక పోలీసు అధికారులను ఎన్ హెచ్ ఆర్ ఐ, జీఎంఆర్ అధికారులకు సూచించారు. జంక్షన్ ల వద్ద ఇంజనీరింగ్ లోపాలు గుర్తించి సవరించాలని ఆదేశించారు. మునగాల మండల కేంద్రంలో స్థానికులతో మాట్లాడి గ్రామ ప్రజలు జాగ్రత్తలు పాటించాలి, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని, రైతులు అప్రమత్తంగా ఉండాలని,గ్రామ సభలు నిర్వహించుకుని రోడ్డు నిభందలు పాటించడం పై అవగాహనతోపాటు తీర్మానాలు చేసుకుని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఆదర్శ గ్రామాలుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డి.ఎస్.పి ప్రకాష్, మునగాల సిఐ వీరరాఘవులు, మునగాల ఎస్సై లోకేష్, జీఎంఆర్ అధికారులు రాజేంద్ర కుమార్, నాగకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి దిశగా పటిష్ట చర్యలు

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- ఐటిఐ అప్ గ్రేడేషన్ కోసం క్యాబినెట్ 4 కోట్ల మంజూరు
- విద్యార్థులకు త్వరగా ఉపాధి లభించేలా నైపుణ్యాలు పెంచుకోవాలి
- విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు ఆంగ్ల భాష పరిజ్ఞానం అందించేలా చర్యలు
- కాటారం పాలిటెక్నిక్ కళాశాల బాలుర వసతిగృహాన్ని ప్రారంభించిన మంత్రి





**కాటారం, ఫిబ్రవరి – 05 నినాదం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి చేసే దిశగా పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రతి విద్యార్థికి కోర్సు ముగిసిన వెంటనే ఉపాధి లభించే విధంగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాలిటెక్నిక్ కళాశాలలో మూడు కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ గతంలో వైయస్సార్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంత విద్యార్థులకు సైతం మంచి విద్య అవకాశాలు అందించాలని కాటారం మండలంలో ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, పది సంవత్సరాల తర్వాత మరో మారు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. 3 కోట్లతో నూతనంగా నిర్మించిన ఎస్సీ బాలుర వసతి గృహం లో కొంత భాగం ప్రత్యేకంగా బాలికలకు కేటాయించాలని త్వరలో బాలికలకు సైతం ప్రత్యేకంగా వసతి గృహం నిర్మాణానికి కృషి చేస్తామని, ఇప్పటివరకు బాలికలకు సైతం అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలో చదివే విద్యార్థులకు కోర్సు ముగిసిన వెంటనే ఉపాధి లభించే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తరపున చేపడుతామని, పరిశ్రమల్లో అవసరమైన నైపుణ్యాలను తెలుసుకుంటూ అది విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఐటిఐ , పాలిటెక్నిక్ కళాశాలలో పరిశ్రమలకు అవసరమైన నూతన కోర్సులు సైతం ప్రవేశపెడతామని అన్నారు. విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుత మార్కెట్లో మనకు మంచి ఉద్యోగం లభించాలంటే నైపుణ్యంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఆంగ్ల పరిజ్ఞానం చాలా అవసరమని వీటిపై సైతం విద్యార్థులకు శిక్షణ అందించే విధంగా పాలిటెక్నిక్ కళాశాలలో చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కాటారం ఐటిఐ కళాశాలను అభివృద్ధి చేసేందుకు క్యాబినెట్ 4 కోట్లు నిధులు మంజూరు చేసిందని, అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాల సైతం అభివృద్ధి చేసే దిశగా త్వరలో నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. కళాశాలలో ని లెక్చరర్లకు 317 జీ . ఓ. సమస్యలు ఉన్నాయని వాటిని సైతం ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని, విద్యార్థులు అందుబాటులో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం కాటారం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 16 లక్షల రూపాయల ఎన్.హెచ్.ఎం. నిధుల తో నిర్మించిన బర్త్ వేటింగ్ రూమ్ ను, 20 లక్షల రూపాయల సి.ఎస్.అర్ నిధులతో నిర్మించిన మెడికల్ ఆఫీసర్ క్వార్టర్స్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎం.పి.పి. సమ్మయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జెడ్ పి.టి.సి.లు , ఎం.పి.పి. లు , సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా మహనీయుల క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05(నినాదం న్యూస్):** బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా పూలే వంటి ఎందరో మహనీయుల మార్గం అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందన్ లాల్ పవర్ అన్నారు సోమవారము సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో కెవిపిఎస్ ముద్రించిన క్యాలెండర్ మరియు డైరీ ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది సమాజం మార్పు కోసం మహనీయులు ఎంతో కృషి చేశారని ఆయన మార్గంలో నడవాలంటే సమాజంలోని అన్ని వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు ఈ యొక్క క్యాలెండర్ను డైరీని ముద్రించడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు ప్రజాకవి జనజ్వాల కెవిపిఎస్ నాయకులు జిల్లా నాయకులు సాంబయ్య నరసింహ శేఖర్ శివ రంజిత్ మన్నెం తదితరులు నాగన్న తదితరులు పాల్గొన్నారు...

## రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05(నినాదం న్యూస్):** జిల్లా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందిన రైతులను అధికారులు ఇబ్బందులకు గురి చేయకూడదని ప్రభుత్వ ఆదేశాల పాటించాలని జిల్లా సహకార సంఘాల అధికారులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సూచించారు. సోమవారం వనపర్తి జిల్లా సహకార కార్యాలయంలో ఆయన జిల్లా పరిధిలోని 15 సంఘాల కార్యదర్శులు అధికారుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే రికవరీలు చేపట్టాలని ఎక్కడ రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకార సంఘాల ద్వారా ఎరువులు విత్తనాలు వ్యవసాయ ఉపకరణాలను రాయితీపై అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. అర్హత గల వారికి రుణాలను మంజూరు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రఘునాథరావు పర్యవేక్షకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మహదేవ్ పూర్ మండలం టస్సర్ కాలనీలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన దశలి పట్టు చేనేత గదుల నిర్మాణం కు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు,పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా.



## ప్రజావాణి ఫిర్యాదుల పరిశీలన

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 (నినాదం న్యూస్)** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఏడు ఫిర్యాదులను పరిశీలించారు . బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజల సత్వర పరిష్కారం కొరకే నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట ట్రైని ఐపీఎస్ రాజేష్ మీనా ఉన్నారు.

## రూరల్ ఎస్సై సతీష్ వర్మను సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సైదులు



**మిర్యాలగూడ ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** మిర్యాలగూడ రూరల్ ఎస్సై సతీష్ వర్మను సోమవారం మర్యాదపూర్వకంగా మిర్యాలగూడ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పరిధిలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి శాంతి భద్రతలకు భంగం కలగకుండా సేవలందించాలని విన్నవించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంగరాల కిరణ్, ఎం ఆర్ పి ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ దైదా రవి, దైద సురేష్, దేశబోయిన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ గ్రామ సమస్యలను పరిష్కరించాలి



**భువనగిరి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం గారు శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి స్వగృహంలో కలిసి వినతి పత్రం అందజేశారు . గ్రామ సమస్యల పైన చర్చించడం జరిగింది గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని తెలిపారు. అదేవిధంగా హన్మాపురం గ్రామం వద్ద విద్యుత్తు జంక్షన్ సమీపము నుండి బస్వాపూర్ వరకు గల నక్ష మట్టిరోడును బీటీ రోడ్డుగా ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చెయ్యాలని అదేవిధంగా బస్వాపూర్ నుండి గంగసానిపల్లి గ్రామం వరకు గల నక్ష మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా ఏర్పాటు చేయాలని నిధులు కేటాయించాలని శాసనసభ్యులకు వివరించారు .బస్వాపూర్ విద్యార్థులు మరియు ప్రయాణికులు భువనగిరికి వెళ్లడానికి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని కోరారు తక్షణమే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని భువనగిరి నుండి బస్వాపూర్, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి గ్రామాల గుండా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. వివిధ గ్రామాల గుండా లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, బస్వాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు, చీమల కొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, మైసయ్య, పోచమ్మ, గిరీష్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపైనే అనుమానాలు.?






- కారేపల్లిలో అక్రమ నిర్మాణాల పరిస్థితి ఏంటి.!
- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులు
- అక్రమణల తొలగింపుపై అధికారుల మీనమేషాలు

**కారేపల్లి, ఫిబ్రవరి 05 (నినాదం న్యూస్):** కారేపల్లిలో రూ.కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జకు కట్టినట్టు ఆక్రమిస్తున్న అధికార యంత్రాంగం నిద్రపోతుందని చెప్పవచ్చు. బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ చివరి వరకు ప్రధాన రహదారి పక్కన ఉన్న విలువైన భూములు ఆక్రమణదారులు ఆక్రమించి ఏం చెక్క నిర్మాణాలు చేపట్టారు. రవాణా, ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు తీవ్రతరం అవుతున్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది.

**నోటీసుల మాట.. మాయేనా.!**

నోటీసులు ఇచ్చిన 48 గంటల్లో ఆక్రమణలు తొలగించాలని గత నెల 27న పంచాయతీ అధికారి నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చి 48 గంటల మాట దేవుడు ఎరుగు, నోటీసులు ఇచ్చి పది రోజులు అవుతున్న అధికార యంత్రాంగం మాట్లాడకపోవడంతో వారి పైనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

**ఆక్రమణలపై మతలబులు ఉన్నాయా.?**

ఆక్రమణ స్థలాలు ఒక్కో గజం విలువ రూ. 30 వేల నుండి రూ.35 వేల వరకు ఉంటుంది. ఇలా ఆక్రమణదారులు ఒక్కొక్కరు సుమారుగా 100 గజాల వరకు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఇంతటి విలువైన భూములు ఆక్రమణలకు గురి అవుతున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటంతో ఇందులో ఏమైనా మతలబులు ఉన్నాయా అని అనుమానాలు తలెత్తుతున్నాయి. మండల అధికారులపై అనుమానాలు తొలగాలంటే ఈ ఆక్రమణలపై, ఇక్కడి అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు..

# ప్రాజెక్టులను కాపాడుకోలేని చేతగాని ప్రభుత్వం

- ధ్వజమెత్తిన మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి
- హోదా మరిచి మాట్లాడుతున్న సీఎం
- రాష్ట్రంలో చంద్రబాబు మార్క్ పాలన నడుస్తుంది..
- లోపాలను సరి చేసుకొని... రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలి
- మాజీ మంత్రుల పిలుపు




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 05, ( నినాదం న్యూస్ ):** ప్రాజెక్టులను కాపాడుకోని చేతగాని ప్రభుత్వం అని రాష్ట్ర మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డిలు తీవ్రంగా ధ్వజమెత్తారు.సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని టిఎస్ఆర్ గార్డెన్స్ లో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై వారు వ్యక్తం చేస్తూ నీళ్లు.. నిధులు.. నియామకాలు అంటూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రాజెక్టులను కాపాడుకోలేని చేతగాని దద్దమ్మల ప్రభుత్వం అని విరుచుకుపడ్డారు .గత 10 ఏళ్ళుగా కేంద్రం, ఆంధ్రావాళ్లు ఎన్ని కుయుక్తులు పన్నిన దీటైన సమాధానం ఇచ్చి కెసిఆర్ ప్రాజెక్టులను కాపాడుకున్నారని, ప్రభుత్వం మారి నెలరోజులు కాకుండానే నాగార్జునసాగర్ ప్రాజెక్టును కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కు అప్పగించారని, పరోక్షంగా ఆంధ్ర వారికే పెత్తనమంతా కట్టబెట్టే ప్రయత్నం ఇదని,ఈ చర్య రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అన్నారు. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకోవటం కోసం కెసిఆర్ పై నిందలు వేస్తున్నారన్నారు. రైతులకు అన్యాయం జరిగితే తాము ఊరుకునేది లేదన్నారు. ప్రాజెక్టులను కాపాడుకునేందుకు కెసిఆర్ ఆధ్వర్యంలో ఉద్యమాలు మొదలు పెడతామన్నారు. కెసిఆర్ బయటికి వస్తున్నాడు అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం పాయింట్లు తడుపుకుంటుందంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు మార్క్ పాలన నడుస్తుందని, రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడే కదా అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రమంతటికి వెలుగులు అందించే యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిలిపివేస్తామంటూ మంత్రి కోమటిరెడ్డి మతితప్పి మాట్లాడుతున్నారని, దమ్ముంటే ఆపాలంటూ సవాలు విసిరారు. ఆ పని చేస్తే ప్రజలే తరిమి కొడతారని హెచ్చరించారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టిన ఘనత కేసిఆర్ దేనన్నారు. అధికారం మదంతో ముఖ్యమంత్రి హోదా మరిచి కెసిఆర్ ని రండలంటూ కారు కూతలు కూస్తున్నారని, రేవంత్ ని మించిన రండ, 420 రాష్ట్రంలో ఎవరూ లేరని తీవ్ర పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ ఊసే లేదని, రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామంటూ బెదిరిస్తున్నారని, రైతులు ప్రజలు తిరగబడి తరిమే రోజు దగ్గరలోనే ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశానని, కాంగ్రెస్ వారి తప్పుడు ప్రచారాలు, కొన్ని లోపాల వలన అధికారం కోల్పోయినప్పటికీ, ప్రజలకు, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. కొద్ది రోజుల్లోనే మిర్యాలగూడలో అందుబాటులో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తానని రాబోయే లోక్ సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐకమత్యంతో పని చేసి సత్తా చాటాలని కోరారు. అనంతరం తాజా మాజీ లైన పలు గ్రామాల సర్పంచులు, నామినేటెడ్ పదవులు కోల్పోయిన వారిని ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం, సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీందర్ కుమార్ నాయక్, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, ఎన్ బిఆర్ వ్యవస్థాపక చైర్మన్ యువ నేత నల్లమోతు సిద్ధార్థ, గుత్తా అమిత్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మోసిన్అలీ, నాగార్జున చారి, వంగాల నిరంజన్ రెడ్డి, షహనాజ్ బేగం, బిఆర్ ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షోయబ్, ఇమ్రాన్, ఫహీముద్దీన్, పూనాటి లక్ష్మీనారాయణ, పట్టణ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి శ్రీనివాస్ యాదవ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మదర్ బాబా, సాధినేని శ్రీనివాసరావు, విజయం శ్రీధర్, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, గుడిపాటి సైదులు బాబు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**



**నల్గొండ బ్యూరో,ఫిబ్రవరి 5( నినాదం న్యూస్ ):** దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి అన్ని విధాలుగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మేకల అభినవ స్టేడియంలో నిర్వహించిన ది వ్యాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సకలాంగులతో సమానంగా దివ్యాంగులకు కూడా నల్గొండ లో ప్రారంభించనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో అవసరమైన వృత్తులలో శిక్షణ ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగులకు మెడికల్ కళాశాల, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని దివ్యాంగులు ఆధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆ దిశగా దివ్యాంగులు ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఫలాలు అందించే విధంగా రుణ సదుపాయాలను కల్పిస్తామన్నారు. దివ్యాంగులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఎప్పుడైనా సెక్రటేరియట్ కు వచ్చి తనను కలవవచ్చని అన్నారు. గతంలో ఆ నాలుగు కుటుంబాలే బాగుపడ్డాయని, ప్రస్తుతం తెలంగాణలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హరిచందన దాసరి, అడిషనల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి, డిఎస్ వైఓ మక్బూల్ అహ్మద్, ఆర్డీవో రవి, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

**విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి – ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించిన మంత్రి**

ప్రభుత్వ కళాశాలలో విద్యను బెదిరిస్తున్న విద్యార్థులు అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ కళాశాల కోమటిరెడ్డి ప్రతి కళాశాల లో ఆయన పర్యటించి విద్యార్థులకు డ్యూయల్ డేస్క్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్చించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా విద్యను భరించాలని ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

# నీటి కోసం అల్లాడుతున్న విద్యార్థులు...

- మునగాల ఎస్సీ హాస్టల్లో గత రెండు రోజులుగా తీవ్రంగా నీటి సమస్య..?
- పట్టించుకోని అధికారులు
- వాటర్ క్యాన్లతో బయట నుండి నీటిని తీసుకువెళుతున్న విద్యార్థులు




**కోదాడ, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో బలోపేతానికై అనేక లక్ష రూపాయల నిధులు కేటాయించి, ప్రతి పేదవాడికి మంచి విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుంది. కానీ అధికారుల అలసత్వం కారణంగా ప్రభుత్వం అనుకునే లక్ష్యం నెరవేరడంలో వెనకడుగు వేయవలసి వస్తుంది. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లుగా అధికారుల తీరు మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా. మునగాల ఎస్టి హాస్టల్లో గత రెండు రోజులుగా విద్యార్థులు తాగునీటి కోసం అల్లాడుతున్నారు. హాస్టల్లో విద్యుత్తు సమస్య కారణంగా నీరు లేక విద్యార్థులు అలమటిస్తున్నారు. కనీసం తాము బట్టలు ఉతుక్కునేందుకు కూడా నీళ్లు లేకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక గత రెండు రోజులుగా వారు బట్టలు సైతం ఉతుక్కోవటం లేదని వాపోతున్నారు. ఇదే విషయమై సదరు వార్డెన్ కు చెప్పిన పట్టించుకోవడంలేదని అన్నారు. సోమవారం సాయంత్రం సైతం మీరు లేకపోవడంతో విద్యార్థులు వాటర్ క్యాన్లతో సుమారు ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్న మునగాల గ్రామంలోకి వచ్చి వాటర్ తీసుకువెళుతుండగా అక్కడే ఉన్న స్థానిక యువత గమనించి వివరాలను అడిగి తెలుసుకుని విద్యార్థులు మాట్లాడే వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అధికారులు స్పందించి త్వరితగతిన విద్యార్థులకు నీటిని అందించాలని కోరుతున్నారు.

# రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలి

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం దళిత బందు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ ని ఎన్నుకొని హుజురాబాద్ లోని దళిత కుటుంబాలన్నిటికీ దళిత బంధు అమలు చేశారని, అందులో భాగంగా కొంతమందికి రెండో విడత రావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం మారడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అకౌంట్లను ఫ్రీజ్ చేయించి వారి జీవితాలను ఆగం చేసిందని హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో ఆయన నియోజకవర్గ దళిత బంధు తో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన బాధితులకు సానుభూతి తెలిపారు. ఇదే క్రమంలో రెండో విడత దళిత బంధు రాకపోవడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక,జమ్మికుంటకు చెందిన దళిత సోదరుడు సోదరీమణి గాజుల అమల, శ్రీనివాస్‌లు మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని అన్నారు. దళిత బంధు అమలులో జాప్యం చేస్తే హుజురాబాద్ లోని దళితులందరితోపాటు రాష్ట్రంలోని దళిత కుటుంబాలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.





# పంచాయతీ ప్రత్యేక అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

- రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు బాధ్యతతో తమ విధులు నిర్వహించాలని రాష్ట్ర రహదారులు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా అధికారులు ఎన్నికలు నిర్వహించే వరకు అదనపు బాధ్యతలు నిర్వహించవలసి ఉన్నందున గ్రామపంచాయతీలో ముఖ్యంగా త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని అన్నారు .రాబోయే ఫిబ్రవరి ,మార్చి నెలల లో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున, త్రాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని ట్యాంకులు,పైప్ లైన్ లీకేజీలు రిపేర్ చేయాలని అన్నారు. ఎమ్మెల్యే లకు కేటాయించిన నిధుల నుంచి తాగునీటి సమస్యకు పరిష్కారానికి నిధులు కేటాయించడం జరుగుతుందని, ఇంకా ఏమైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తమ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి గ్రామపంచాయతీలో ఎటు వంటి నిధులు ఉన్నాయి, నిధుల లభ్యత, ఎంత ఖర్చు పెట్టారు అని పరిశీలించలని అన్నారు.

గ్రామపంచాయతీలో ముఖ్యంగా త్రాగు నీటి సమస్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఇంటి పన్ను,లే అవుట్ అనుమతులు ,నాలా టాక్స్ సక్రమంగా వసూలు చేయాలని తెలిపారు గ్రామ పంచాయతీ కి వచ్చే ఆదాయంతో గ్రామ పంచాయతీ నిర్వహణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ పి ఎం విశ్వకర్మ పథకం గురించి వివరించడం జరిగింది పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాలచేతి వృత్తులకు ఒక లక్ష రుణం 5 శాతం వడ్డీతో అందజేయడం జరుగుతుందని, 18 నెల్లో తిరిగి చెల్లించేవలసి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,జడ్.పి.సి. ఈ. ఓ.ప్రేమ్ కరణ్ రెడ్డి,డి.పి. ఓ.విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేటు పడింది...

● నిధుల దుర్వినియోగంలో సస్పెండ్ అయిన ఎంపీడీవో విజయశ్రీ...



**కోదాడ, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** కోదాడ ఎంపీడీవోగా పనిచేసిన విజయశ్రీని పంచాయతీరాజ్ కమిషనర్ నిధుల దుర్వినియోగంపై సోమవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను వెలువరించారు. ఈ సందర్భంగా ఇటీవల మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఎంపీడీవో ఎంపీపీ పై అధికారులు విచారణ చేశారు. ప్రాథమిక విచారణలో 28 లక్షల పైగా దుర్వినియోగమైనట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. కోదాడ ఎంపీడీవో గా పని చేస్తూ ఇటీవల కోదాడ నుండి జాజిరెడ్డి గూడానికి బదిలీపై వెళ్లారు. గతంలో చేసిన విచారణ నిమిత్తం సోమవారం సస్పెండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీవి పనికి రాని మాటలు..

## చేతకాని హామీలు

● రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అందరు కలసికట్టుగా పనిచేసి వినోద్ కుమార్‌ను గెలిపించాలి

● రైతులు అయోమయంలో ఉన్నారు రైతంగానికి అండగా ఉంటాం

● కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్



**కరీంనగర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సోమవారం రోజున రాజశ్రీ గార్డెన్ రేకుర్తి లో జరిగింది.ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్,కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పనికి రాని మాటలు, చేతకాని హామీలు ఇచ్చి అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపైకి తీసుకు వచ్చేందుకు వారిలో ధైర్యాన్ని నింపేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తు న్నన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఛాలెంజ్ గా తీసుకుని నన్ను 4వ సారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి కార్యకర్తకి, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సైతం అదే కసితో పని చేసి వినోద్ కుమార్ ను ఎంపిగా గెలిపించుకుందాం అని కోరారు.కాంగ్రెస్ పాలనలో రైతాంగం పరేషాన్ లో ఉన్నారు. అదే బిఆర్ఎస్ పాలనలో రైతులు అడుగక ముందే అన్ని సౌకర్యాలు కల్పించాం రుణ మాఫీ, రైతు బంధు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఇప్పటికి సాగు నీరు లేక గోస పడుతున్నారు.ప్రజలు నానా ఇబ్బందికి గురివుతున్నారని చెప్పారు.ప్రజలకు సాగు నీరు, తాగు నీరు, ప్రాజెక్ట్ ల నుండి నీటిని విడుదల చేసి కుంటలు, చెరువులు నింపాలని సూచించారు.బిఆర్ఎస్ పార్టీ కి కేసులు జైళ్లు కొత్త కాదని భయపడే అవసరం లేదన్నారు. నీటి కొరకు ప్రజల తరుపున ఉద్యమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,మేయర్ సునీల్ రావు, జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్, సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఉద్యోగాలు, లోన్ యాప్‌ల పేరుతో మోసాలు

● నిరుద్యోగులు అమాయక ప్రజలే టార్గెట్‌గా మోసాలు

● మీడియా సమావేశంలో హుజురాబాద్ ఏసిపిఎల్ జీవన్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** సైబర్, ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చిన కాల్స్ పట్ల గాని మెసేజ్ లింకుల పట్ల గాని ప్రజలు నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఏసిపి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. సోమవారం వీణవంక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి వీణవంక ఎస్సై బి వంశీకృష్ణ మాట్లాడుతూ, మంగళవారం రోజున మండలంలోని గనుముకుల గ్రామానికి చెందిన వద్దూరి రాజు( 29) అనునతనికి అమిటల్ మార్కెటింగ్ లో జాబ్ అపర్ ఉన్నదని ముందుగా మీరు కొంత డబ్బు పెట్టుబడిగా పెట్టాలని తన మొబైల్ ఫోన్ కు ఒక అపరిచిత వ్యక్తి నుండి మెసేజ్ పంపి మీరు క్రిప్టో కరెన్సీ మీద మీరు డబ్బులు ఇన్వెస్ట్ మెంట్ చేస్తే లాభాలు వస్తాయని, తప్పుడు సంకేతాలు ఇచ్చి రూపాయలు 1,07,000/- మోసపూరితంగా అపరిచిత వ్యక్తి డబ్బులు కాజేసాడని ఏసిపి తెలిపారు. తర్వాత డబ్బులు పంపిన వ్యక్తికి ఎలాంటి జవాబు ఇవ్వడము లేదని మంగళవారం రోజున వీణవంక పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా గుర్తుతెలియని వ్యక్తి పైన కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వీణవంక మండలము లోని గ్రామాల ప్రజలు, యువకులు మొబైల్ ఫోన్ లలో వచ్చే అనవసరమైన లింక్ లను ఓపెన్ చేయవద్దని, సైబర్ మోసగాళ్ల ఉచ్చు లో పడి ఆర్థికంగా మోసపోవద్దని, మీకు సంబంధము లేని ఫోన్ లింకులను ఓపెన్ చేయకూడదని ఆయన ప్రజలకు యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్సై వంశీకృష్ణ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# కమాన్పూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణ

● పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందించని అధికారులు




**కరీంనగర్, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్ )**
కొత్తపల్లి మండలం కమాన్పూర్ గ్రామ శివారులోని సర్వేనెం. 137 లో మరియు ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమాలపై కమాన్ పూర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా సమన్వయకర్త మహ్మద్ అమేర్ సోషల్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కి నేడు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. కలెక్టర్‌కి అందజేసిన వినతిపత్రంలో కొత్తపల్లి మండలంలోని కమాన్పూర్ గ్రామ శివారులోని ఆర్ బి రోడ్డుకు ఆనుకొని యున్న సర్వేనెం.137 లో అక్రమాలు జరుగుతున్నాయని ఈ సర్వేనెంబర్ లో పట్టాదారులకు 1964 సంవత్సరం నుండి 0-17 గుంటల భూమి మాత్రమే ఉండేదని 1984 లో ఆర్ %డ% బి రోడ్డు కింద 0-17 గుంటల భూమినుంచి 0-08 గుంటలు పోగా, వారికి నష్టపరిహారం కూడా వచ్చినది కానీ 2000-2001 సంవత్సరంలో రికార్డులలో తప్పుగా 0-27 గుంటల భూమి ఉందని నమోదు చేసారు. దీనిని ఆధారంగా చేసుకొని రియల్ ఏస్టేట్ వ్యాపారులు పట్టాదారుల నుంచి భూమి కొనుగోలు చేసి, అక్రమాలకు పాల్పడుతున్నారు. 0-17 గుంటల భూమిలో నుంచి ఆర్ %డ% బి రోడ్డు క్రింద 0-08 గుంటల భూమి పోను మిగతా 0-09 గుంటల భూమికి గాను వారి నుండి 0-27 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు రికార్డులు సృష్టించారు. పట్టాదారుల భూమి పక్కనే ప్రభుత్వ భూమి ఉండడంతో, వారు దానిని కలుపుకొని మొత్తం 0-27 గుంటల భూమిని కబ్జా చేసి బేస్మెంట్ నిర్మించినారు. ఈ ప్రభుత్వ భూమిలోనే మార్క్ ఫెడ్ గోదాం నిర్మాణం కోసం అప్పటి పార్లమెంటు సభ్యులు 2009 లో భూమి పూజ కూడా చేశారు. రైతులకు ఉపయోగపడే భూమి కబ్జాకు గురవుతున్నందున అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టి ఇట్టి భూమిని ప్రజల అవసరాల కోసం స్వాధీనం చేసుకోవాలని గత సంవత్సరం క్రితంనుండి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ఈవియం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా నిర్వహణ

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్ ):** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ఎఫ్ ఎల్ సి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ఈవియం గోడౌన్‌లో ఈవిఎం మెషిన్ల లెవెల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ 2024 సాధారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లి సూచనలు మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ గారు జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 2172 బియు లు, 1781 సియూ లు, 2124 వివి పాట్ లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, ఇంచార్జీ డిఆర్ఓ పవన్ కుమార్, తహసీల్దార్ రమేష్, సూపరింటెండెంట్ చరణ్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనీల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిమడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధితిరుమల్ రెడ్డి, ఎంఐఎం అమీన్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య పాల్గొన్నారు.

# పారదర్శకంగా విధులు నిర్వహించాలి

● జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల, ఫిబ్రవరి 05( నినాదం న్యూస్):** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృధ్ధి పథంలో చట్ట ప్రకారం పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల ఒకటి నుండి గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న దృష్ట్యా గ్రామాలను అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా పంచాయతీ రాజ్ చట్ట ప్రకారంగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో పారిశు ధ్యం, మంచినీటి సరఫరా, పన్నుల వసూళ్లు, వివిధ పథకాల క్రింద చేపట్టే పనుల పరిశీలన చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ నెల 7 నుండి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను నిర్వహించాలని తెలిపారు. బకాయిల చెల్లింపులు, పారిశుధ్యం, వీధి దీపాల విద్యుత్ బిల్లుల చెల్లింపులు, మల్టీ పర్పస్ వర్కర్ల వేటనాల చెల్లింపులు, ట్రాక్టర్ల బ్యాంక్ వాయిదాల చెల్లింపులు చేయాలని తెలిపారు. అలాగే ఇంటి పన్నుల వసూల్లు నిర్వహించాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులను వచ్చే మార్చి 31 లోగా పూర్తి చేయించాలని, నాణ్యత లను పరిశీలించాలని తెలిపారు. నర్సరీల్లో మొక్కల పెంపకం, వైకుంఠ దామాలు, సెగ్రి గేషన్ షేడ్స్ నిర్వహణ,విద్యుత్ దీపాల నిర్వహణ, ఇంటింటికీ త్రాగునీరు వంటి ప్రధాన కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ప్రతీ చెల్లింపులు డిజిటల్ సంతకంతో ప్రత్యేక అధికారి నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి, అవసరమైన సమయంలో గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. అట్టి గ్రామ సభలకు ప్రజలను, గ్రామ పెద్దలను ఆహ్వానించాలని సూచించారు. రిజిస్టర్ ల నిర్వహణ చట్ట ప్రకారం నిర్వహించాలని అన్నారు. వీధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రతీ ఒక ప్రత్యేక అధికారి తెలిసి ఉండాలని అన్నారు. అంతకుముందు ఎంపీడీఓ సంతోష్ పవర్ పాయింట్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని, మిషన్ భగీరథ ఈఈ శేఖర్ త్రాగునీటి సరఫరా పై వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రఘువరన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నరేష్, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



**సిర్పూర్, ఫిబ్రవరి 05(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా జర్నలిస్ట్ జేఏసీ బాధ్యులు అబ్దుల్ రహమాన్, రవి నాయక్ జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే కు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడేను జర్నలిస్టులతో కలిసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు ఇతర జిల్లాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చారని ఆసిఫాబాద్ జిల్లాలో కూడా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను వారు విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో గతంలో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కొరకు అన్ని సంఘాల ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పాటు చేసి జర్నలిస్టుల ఇండ్ల సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని జిల్లాలోని ప్రజాప్రతినిధులు కూడా జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు జేఏసీ నాయకులు ప్రకాష్ గౌడ్ , వేణుగోపాల్, తుకారం , నరేందర్, సంతోష్, కృష్ణంరాజు , స్వామి , అన్నారావు , అబ్దుల్ హన్నాన్ , అడప సతీష్ , సోజర్ , చందు, రాధాకృష్ణ చారి శ్రీధర్, రాజు, నితేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే సీజ్ చేస్తాం..

● డీఎల్పీఓ గంగా భవాని...



**కేసముద్రం ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** కేసముద్రం స్టేషన్ పరిధిలో లైసెన్సులు లేని షాపులు తప్పక లైసెన్స్ లు తీసుకోవాలని డిఎల్పిఓ గంగాభవాని షాపుల యజమానులను హెచ్చరించారు.సోమవారం నాడు కేసముద్రం స్టేషన్లో గల లైసెన్స్ లేని షాపులను ఆకస్మికంగా ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసముద్రం స్టేషన్ పరిధిలోని 98 షాపులకు నేటికి లైసెన్స్ లు లేవని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం షాపుల నిర్వాహకులు తప్పక లైసెన్సులు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా లైసెన్సులు తీసుకొని యెడల వారి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ నుంచి నోటీసులు జారీచేసి చాలా రోజులవు తుందని,అయిన నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటి షాపు యజమానులపై కఠినమైన చర్యలు ఉండబోతాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్,ఈవో అశోక్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విలేకరిగా అవార్డు అందుకున్న జబ్బార్ ఖాన్



**రామగిరి ఫిబ్రవరి 05 (నినాదం న్యూస్):** కమాన్ పూర్ సీనియర్ పాత్రికేయుడు ఉత్తమ విలేఖరిగా అవార్డు అందుకున్నారు. గోదావరిఖనిలో ప్రముఖ డాన్స్ మాస్టర్ దేవా ఆధ్వర్యంలో బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారు నిర్వహించిన 2024 తెలంగాణ రాష్ట్ర పురస్కార అవార్డును అందుకున్నారు. కమాన్ ఊరు మండలం గుండారం గ్రామానికి చెందిన జబ్బర్ ఖాన్ గత 30 సంవత్సరాలుగా 1993 నుండి వివిధ పత్రికల్లో కథనాలు వ్యాసాలు వార్తలు రాసి ప్రజల మన్నలను పొందారు దీంతో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు గుర్తించి ఆయనను శాలువాతో సత్కరించి షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, జబర్దస్త్ వెంకీ, ఆట మల్లేష్, దయానంద్, గాంధీ, యూట్యూబ్ వర్షిని, ప్రశాంత్, అంత అడుగుల నాగరాజు, రాజేందర్, సునీల్, భూపల్లి జ్యోతి, డాక్టర్ మేకల శరణ్య మారుతి లు పాల్గొన్నారు. అవాడ్డు అందుకోవడం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు అజయ్ తోపాటు డాక్టర్ ఖాన్ ఆహాద్, అన్వర్, జాఫర్ద్, ఖాదర్, వాజిద్, ఆజర్, సుహేల్, తప జుల్ దండే సదయ్య మతిన్ ఖాన్ రఫీక్ పెండ్యాల రాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**కరీంనగర్, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్ )**
బిఆర్ఎస్ పాలననుండి విముక్తి కలిగి కాంగ్రెస్ ప్రజా పాలన నడుస్తా ఉంటే జీర్ణించుకోలేని వారు ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దగ్ధం చేశారని దగ్ధం చేసిన వారి పై పోలీసులు చర్య తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి ఇందిరా చౌక్ వద్ద పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకుల మీద చర్య తీసుకోవాలని కాంగ్రెస్ ప్రజా పాలనను చూసి తట్టుకోలేక పోతున్నారని కాంగ్రెస్ నాయకులం కన్నెర్ర చేస్తే భస్మమై పోతారని ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,అబ్దుల్ రే హమాన్,సయ్యద్ అఖిల్,కుర్ర పోచయ్య,దన్న సింగ్,దండి రవీందర్,లాయక్,పొరండ్ల రమేష్,మెతుకు కాంతయ్య,అస్తపురం రమేష్,పెద్దిగారి తిరుపతి,షేహెన్ష, బషీర్,ముల్కల కవిత,మహాలక్ష్మి,దీకొండ శేఖర్,అజయ్, సిరాజొద్దిన్, మాసుంఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

**ఖానాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**



ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్ ఆహ్మద్, ల పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానంలో పార్టీలకతీతంగా 9 మంది కౌన్సిలర్లు చేతులెత్తి వారి యొక్క సంఖ్య బలాన్ని నిరూపించుకున్నారు. ఆర్డీవో రత్న కళ్యాణి వారి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సమక్షంలో అవిశ్వాస తీర్మానం ప్రకటన జరిగింది. ఇందులో బి ఆర్ ఎస్ కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు ఛైర్మన్, వైస్ చైర్మన్ లపై చేతులెత్తి అవిశ్వాసాన్ని ప్రకటించారు. కాగా కాంగ్రెస్ చెందిన కౌన్సిలర్లు రాజుల సత్యం, కిషోర్ నాయక్, ఆఫ్రిన ఖానం బి అర్ ఎస్ కు చెందిన విజయ లక్ష్మి, పరిమి లత, కావలి సంతోష్, బి జే పి కి చెందిన కౌన్సిలర్ నాయిని స్రవంతి, ఇండిపెండెంట్ కుర్మా శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఆర్డీవో గారు దీని గురించి ప్రభుత్వానికి నీవేదిక అందిస్తానని, ప్రభుత్వ ఆదేశాలను ప్రకారం ఛైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక జరుగుతుందని తెలియజేశారు. కాగా ఇటీవల హైకోర్టు స్టే తొలగించడంతో అవిశ్వాసనికి ఏర్పాట్లు చేయడం జరిగింది.

## పోలేపాక అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి**



**పిబ్రవరి 05 (నినాదం న్యూస్):** హనుమకొండ సుబేదారి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, క్యాంపు కార్యాలయం నందు 2024 లోకసభ ఎన్నికల వరంగల్ పార్లమెంటు వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా నియమితులైన పోలేపాక అశోక్ కు హార్దిక శు భాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో కుందూరు వెంకట్ రెడ్డి, పింగిలి వెంకట నరసింహ రెడ్డి, కమ్మగొని ప్రభాకర్ గౌడ్, చింత ప్రకాష్, తౌటం చందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జాన్‌పాకలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్

**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 05 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ జాన్ పాకలో వివిధ అభివృద్ధి పనులు, శానిటేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్. డివిజన్ పరిధిలో శానిటేషన్ కార్యక్రమాలు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని, మున్సిపల్ శానిటేషన్ జవాన్ రాజేష్ కి సూచించారు.ప్రజలు కూడా అవగాహనతో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సిబ్బంది కి అందించగలరని, ప్లాస్టిక్ వస్తువులు ప్లేట్లు లాంటివి మురికి కాలువలో వేయకుండా సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాన్ పాక భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు గాద్దుల రాజు, బోనాల రమేష్, బొంత వెంకన్న, శివరాత్రి కృష్ణ, చైతన్య, మున్సిపల్ జవాన్ రాజేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జాన్సన్ పర్యటన



**ఖానాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్)**
ఖానాపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి జాన్సన్ నాయక్ గారు కడెం, దస్తురాబాద్, ఇంద్రవెల్లి మండలాల్లో పర్యటించారు. మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలం అని బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం పై దృష్టి సారించాలని, తెలంగాణ కోసం ఉద్యమం చేసి తెలంగాణను సాధించుకున్న పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని కార్యకర్తలే బి ఆర్ ఎస్ పార్టీకి పట్టుకొమ్మలని కార్యకర్తలు కలిసి మెలిసి ఉండాలని, కొత్త పాత తేడా లేకుండా సమన్వయంతో కలిసి మెలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి సైనికుల్లా కష్టపడి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ట్రస్మా కార్యదర్శికి ఘన సన్మానం..



**సుల్తానాబాద్,జనవరి 05 (నినాదం న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా ట్రస్మ కార్యదర్శి విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాం డెంట్ బుచ్చిరెడ్డి ఈ మధ్యకాలంలో వి దేశీ పర్యటన ముగించుకొనిస్వదేశ ఆగమనం చే సిన సందర్భంగా సుల్తానాబాద్ ప్రైవేట్ పిఈటి పేట ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పేట జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు ఇక్బాల్ శివకృష్ణ ఉపాధ్యక్షులు సత్యానా రాయణ జిల్లా కోశాధికారి ప్రవీణ్ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు అజహరుద్దీన్ వ్యాయామ ఉపాధ్యాయుల పవన్ విజ్ఞాన్ హై స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# యాదవ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**మంథని ఫిబ్రవరి 5( నినాదం న్యూస్):** మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి సోమవారం యాదవ సంఘం నాయకులు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు యాదవ సంఘం భవనానికి సిడిపి నిధుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు కేటాయించినట్లు ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి పేరవీణ లింగయ్య యాదవ్ తెలిపారు. ఎగ్లాస్పూర్ గ్రామంలో యాదవులు అధిక సంఖ్యలో ఉన్నారనే విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి నిధులు కేటాయించారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్యక్రమం



ప్రారంభోత్సవానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరవెన లింగయ్య యాదవ్, సంఘం అధ్యక్షుడు దండిగ సమ్మయ్య చెన్నవీన సదానందం, దండిగ కొమురయ్య, అప్పల బాబు, మాధరవేన రాజయ్య, చెన్నవేన రమేష్, పెరవేణ రాజేష్, ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న ముల్కనూర్ డైరీ

- డెయిరీకి ఐఎస్ఓ సర్టిఫికెట్ పొడిగింపు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** ములుకనూరు మహిళ స్వకృషి డైరీ ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ ను మరోసారి పొడిగించారు. మహిళ పాడి రైతుల నుండి స్వచ్ఛమైన పాలను సేకరించి, పాల ఉత్పత్తులను తయారు చేసి వివిధ జిల్లాలకు అందించే ములుకనూరు మహిళా స్వకృషి డెయిరీ కి మొదటిసారి 2021 వ సంవత్సరంలో ఐఎస్ఓ దక్కింది.2023 లో గడువు ముగిసింది. తాజాగా రెండవసారి 2024 వరకు పొడిగించినట్లు ఐఎస్ఓ ఆడిటర్ అడపాల రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా సోమ వారం ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెయిరీ లో పాల సేకరణ ప్రాసెసింగ్ నాణ్యత అమ్మకాలు అన్ని



అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలించినట్లు స్పష్టం చేశారు.డెయిరీ పాటి స్తున్న నాణ్యత ప్రమాణాలు వారిని సంతృప్తి పరిచాయని ఈ సందర్భంగాడెయిరీ జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాల నాణ్యతా ప్రమాణాలపై రాజీ పడకుండా సప్లై చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పుట్టపాకలో హెల్త్ క్యాంపును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని ఫిబ్రవరి 5( నినాదం న్యూస్)**
మంథని మండలం పుట్టపాక గ్రామంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సందర్శించారు. రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఫీవర్ క్యాంపుని సందర్శించి, అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మంథని మండల బీసీ సెల్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ ఐలి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి సురేష్, రేపాక శ్రీకాంత్ ఉన్నారు.